

జహీరాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, వేదికపై అభ్యర్థి కొనింటి మాణిక్, మంత్రి హరీశ్‌రావు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు

# జజ్జనకర జనం జహీరాబాద్ గులాబీవనం

## జహీరాబాద్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్‌సక్సెస్

- వేలాదిమంది జనంతో కిక్కిరిసన సభాప్రాంగణం
- కరతాల ధ్వనుల మధ్య సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు


జహీరాబాద్ ప్రజా ఆశీర్వాద సభా వేదికపై ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

జహీరాబాద్ గులాబీవనంగా మారింది. తండాలు, పల్లెలు, పట్టణాల తోవలన్నీ జహీరాబాద్‌కే దారితీశాయి. మహిళలు, రైతులు, యువకులు, వృద్ధులు ఉత్సాహంగా తరలిరావడంతో గులాబీ జాతర సాగింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో గురువారం సీఎం కేసీఆర్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. సభకు సబ్బండ వర్గాల ప్రజలు వచ్చి బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. సభలో జై తెలంగాణ.. జై కేసీఆర్ నినాదాలు మార్మోగాయి. కళాకారులు ఆటపాటలతో సందడి చేశారు. మంత్రి హరీశ్‌రావు, జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలను ఉత్సాహపరిచారు. బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు జై తెలంగాణ, జై బీఆర్ఎస్ అంటూ నినాదాలతో సభను హోరెత్తించారు.

– సిద్దిపేట, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/జహీరాబాద్


జహీరాబాద్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివస్తున్న జనం




జై తెలంగాణ... జై కేసీఆర్ అంటూ నినాదాలతో తరలివస్తున్న జనం


డప్పు దరువులతో సభకు తరలివస్తున్న కళాకారులు, ప్రజలు


జహీరాబాద్ సభకు తరలివస్తున్న మహిళలు


జహీరాబాద్ సభకు భారీగా హాజరైన జనం